తెలంగాణలో పంచాయతీ ఎన్నికల డప్పు మోగింది మూడు విడతల్లో పోలింగ్



02

ప్రజాజ్యోతి
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
బుధవారం 26 నవంబర్ 2025 | పేజీలు : 10



02

# మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



## మద్దూరు మండలంలో ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం

666 సంఘాల రుణాలకు రూ.5743757 వడ్డీ మాఫీ

02

# మద్దూరు మండలంలో ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం

## 666 సంఘాల రుణాలకు రూ.5743757 వడ్డీ మాఫీ

**నాని పేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్ 25:** నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో అర్హులైన మహిళలకు చీరలను పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు అందజేశారు.మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళా సంఘాల సభ్యులు విశేషంగా పాల్గొన్నారు. ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల భాగంగా ప్రతి అర్హ మహిళకు కొత్త చీర అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.ఇందిరమ్మ చీరల పంపిణీతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. మద్దూరు మండలంలోని వివిధ గ్రామాల మహిళా సంఘాలు తీసుకున్న లోన్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ మాఫీ చేయడం జరిగింది.వడ్డీ మాపి చేసిన చెక్కును మంగళవారం రోజు మహిళా సంఘాలకు 666 సంఘాలకు రూ.5743757 వడ్డీ చెక్కును పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమాలు సజావుగా సాగేందుకు స్థానిక సిబ్బంది సమన్వయం చేశారు. ఈకార్యక్రమంలో ఏపీఎం కృష్ణవేణి,ఎంపీడీవో సీసీలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి,వివిధ గ్రామాల మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**కల్వకుర్తి, నవంబర్ 25 ( ప్రజా జ్యోతి ) :** మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మహిళ ఉన్నతి తెలంగాణ ప్రగతి, ఇందిరా మహిళ శక్తి, మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వెల్దండ, కల్వకుర్తి మండలాల మహిళ సంఘాల సభ్యులకు రూ కోటి 27 లక్షల చెక్కు ను అందచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక చేయూతనిస్తూ వారిని ఉన్నత స్థానంలో నిలుపుటకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో మహిళా పథకాలు అమలు చేస్తుందని వాటిని మహిళలు సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని ఇప్పటికే ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించిందని తెలిపారు. రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందని అన్నారు. ఎంపీడీవో వెంకట నారాయణ,, ఎమ్మార్వో ఇబ్రహీం, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ డైరెక్టర్స్ మసూద్, రమకాంత్, నాయకురాలు రేష్మ బేగం, మహిళ సంఘాల అధికారులు శ్రీదేవి,చంద్రయ్య, వెల్దండ, కల్వకుర్తి మండలాల మహిళ సంఘాల సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# తెలంగాణలో పంచాయతీ ఎన్నికల డప్పు మోగింది

**మొదటి విడత పోలింగ్: డిసెంబర్ 11,**
**రెండో విడత పోలింగ్: డిసెంబర్ 14,**
**మూడో విడత పోలింగ్: డిసెంబర్ 17**

మహబూబ్ నగర్ నవంబర్ 25 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తెలంగాణలో పంచాయతీ రాజ్ ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైంది. మంగళవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మీడియా సమావేశంలో ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించారు. దీంతో ఈ సాయంత్రం నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ఆచరణ నియమావళి అమల్లోకి వచ్చింది.

కమిషనర్ వివరాల ప్రకారం, పంచాయతీ ఎన్నికలను మొత్తం మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, అంతకుముందు విరామం అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు ప్రకటించారు.

గ్రామ పంచాయతీలలో ప్రజాస్వామ్య ఉత్సవానికి రాష్ట్రం సిద్ధమవుతున్న ఈ సందర్భంలో, ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఎన్నికలకు ఎట్టకేలకు ముహూర్తం ఖరారైంది. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) షెడ్యూల్‌ను విడుదల చేయడంతో.. రాష్ట్రంలోని 31 జిల్లాల పరిధిలో కోటి 66 లక్షల మంది గ్రామీణ ఓటర్లు తమ నాయకులను ఎన్నుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఎన్నికల సందడి మొదలైంది.ఎస్ఈసీ అధికారిణి రాణి కుముదిని ప్రకటించిన వివరాల ప్రకారం.. ఈ ఎన్నికల ప్రక్రియ మొత్తం మూడు విడతల్లో జరుగనుంది. డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండో విడత, డిసెంబర్ 17న మూడో విడత పోలింగ్ జరగనుంది. ఉ నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం మొదటి విడతకు నవంబర్ 27న, రెండో విడతకు నవంబర్ 30న, మూడో విడతకు డిసెంబర్ 3న ప్రారంభమవుతుంది. రాష్ట్రంలోని మొత్తం 12,728 గ్రామ పంచాయతీలకు.. 1,12,288 వార్డులకు ఈ ఎన్నికలు జరుగుతాయి. ఈ స్థానిక ఎన్నికలు గ్రామస్థాయి అభివృద్ధికి, సంక్షేమానికి పాలకవర్గాన్ని ఎన్నుకోవడంలో అత్యంత కీలకం కావడం వల్ల.. ప్రధాన రాజకీయ పార్టీలు కూడా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని తమ మద్దతుదారులను గెలిపించుకోవడానికి వ్యూహాలు సిద్ధం చేస్తున్నాయి. పూర్తి వివరాలు ఎస్ఈసీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.





## దామరగిద్ద కేజీబీవీలో విద్యార్థులకు ఎనీమియా ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమం

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సామాజిక ఆరోగ్య అధికారి పి నారాయణ

**దామరగిద్ద నవంబర్ 25(ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండలంలోని కేజీబీవీ ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో మంగళవారం ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 10 నుండి 19 సంవత్సరాల మధ్య వయసు గల కిషోర బాలికలందరికీ రక్తహీనత (ఎనీమియా) వలన కలిగే ఆరోగ్య నష్టాలు వాటి నివారణ కోసం పోషకాహారపు ప్రాముఖ్యత ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్ల వినియోగం పచ్చి ఆకుకూరలు పండ్ల వినియోగం వంటి అంశాలపై ఉపాధ్యాయులు ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. అనంతరం బాలికలు రక్తహీనతను తగ్గించుకోవడానికి పాటించాల్సిన అలవాట్లు సమతుల్యాహారం అవసరంపై నిపుణులు సూచనలు అందించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సామాజిక ఆరోగ్య అధికారి పి నారాయణ ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్లు వెంకటేష్ కిష్టమ్మ కేజీబీవీ ప్రిన్సిపాల్ శృతి పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి




**కోస్గి మండలం ప్రజాజ్యోతి నవంబర్25:**నారాయణపేట జిల్లా కోస్గి మండలంలో బిఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆగం చేస్తున్నదని కొడంగల్ బి అర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందరరెడ్డి తీవ్ర స్థాయిలో ప్రభుత్వాన్ని విమర్శించారు. మంగళవారం నాడు కొడంగల్ నీయోజకవర్గ వ్యాప్తముగా బి ఆర్ ఎస్ ఆధ్వర్యములో కోస్గి పట్టణములోని శివాజీ కూడలి నందు జరిగిన భారీధార్నాలో ఆయన ప్రసంగిస్తూ యాసంగిలో రైతులకు రావలసిన ఒక్క వెయ్యి ఒక్క వంద కోట్ల రూపాయల బోనస్ విడుదల చెయాలని మరియు పంటల భీమాను అందజేయాలని అలాగే పూర్తి స్థాయిలో రైతు బందును సకాలములో రైతులకు విత్తనాలను వంద శాతం రుణమాఫీ కరెంటు సరఫరా గన్ని బ్యాగుల కొరత లేకుండా ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహారించాలని ఆయన పేర్కొన్నారు. ఈ ధర్నాలో నియోజకవర్గ అన్ని మండలాల బి అర్ ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# భూమితో ఉన్న అనుబంధాన్ని ఎవరు మర్చిపోరు శ్రీ శైలం

# భూ నిర్వాసితుల నాలుగు దశాబ్దాల కల నెరవేరేనా

## ప్రజా భవన్ ను ఆశ్రయించిన నిర్వాసితుల ఐఏఎస్ నోడల్ ఆఫీసర్ దివ్య మేడం గారికి వినతిపత్రం అందజేసిన



**చిన్నంబావి నవంబర్ 25 (ప్రజా జ్యోతి) హైదరాబాద్,**భూమి కన్నతల్లి ఆమెతో ఉన్న అనుబంధాన్ని ఎవరు మర్చిపోతారు? ప్రజాప్రయోజనం కోసం బలవంతంగా భూములు తీసుకున్నా, ఇచ్చిన హామీలు నేటి వరకు నెరవేరకపోవడంతో శ్రీశైలం ప్రాజెక్టు భూ నిర్వాసితుల హృదయం ఇంకా రక్తమడుస్తూనే ఉంది. కొల్లాపూర్, చిన్నంబావి అల్లంపూర్ తాలూకాలలోని గ్రామాలు 1980లో నీటి ముంపుకు గురై వేలాది కుటుంబాలు తమ జీవనాధారాన్ని కోల్పోయాయి. నాటి నుండి నేటివరకు ఉద్యోగం ఎప్పుడు వస్తుందో? నష్టపరిహారం ఎప్పుడు అందుతుందో? అనే ప్రశ్న నిర్వాసితుల గుండెల్లో మిగిలిన ముద్రగానే ఉంది.ఇప్పటికీ 98 జీవో అమలు కాకపోవడంపై ఈరోజు ప్రజా దర్బార్ లో మాట్లాడిన బాధితుడు పెబ్బేటి నారాయణరెడ్డి డాగోజీరావు మాట్లాడుతూ “భూమిని కన్నతల్లి అనుకుంటాం. ఆమెను వదిలి మరొకచోటికి వెళ్ళడమంటే ప్రాణం విడిచేంత కష్టం. ప్రజల కోసం అని మా భూములు తీసుకున్నారు. ఒక కుటుంబానికి ఒక ఉద్యోగం ఇస్తామని అప్పటి సీఎం ఎన్టీఆర్ రామారావు 98 జీవో జారీ చేశారు. కానీ మాట మాటగానే మిగిలిపోయింది. 40 ఏళ్లైనా ఉద్యోగం నెరవేరలేదు. ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోయే పరిస్థితి వచ్చింది” అని వేదన వ్యక్తం చేశారు.

ప్రజా భవన్‌ను ఆశ్రయించిన నిర్వాసితుల ర్యాలీ.ఏళ్లతరబడి ఎదురుచూపులు విసిగించడంతో నేడు ఉమ్మడి పాలమూరు జిల్లాల 98 జీవో నిర్వాసితులు హైదరాబాద్ ప్రజా భవన్‌కు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వారి డిమాండ్ ఒక్కటే “మన బాధను నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి వినిపించాలి.”జటప్రోల్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు నిలబడతారన్న కొత్త ఆశతో నిర్వాసితులు ఇక్కడకు చేరుకున్నారు.పక్క రాష్ట్రంలో న్యాయం ఇక్కడ ఎందుకు అన్యాయం 2011లో ఆంధ్రప్రదేశ్‌లో నందికొట్కూరు తాలూకా శ్రీశైలం ముంపు బాధితులకు 984 ప్రభుత్వ ఉద్యోగాలు కేటాయించగా, తెలంగాణ నిర్వాసితులకు అలాంటి అవకాశం ఇప్పటికీ రాలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు 674 ఉద్యోగాల జీవో జారీ చేయడం బాధితుల ప్రశ్నలను మరింత పదునెక్కించింది.“పక్క రాష్ట్రంలో న్యాయం జరుగుతుంటే మాకు మాత్రం దూరమవడం ఎందుకు?మా భూములే ఎక్కువ నీటిముంపులో పోయాయి నష్టపరిహారం మాత్రం మాటల్లోనే నిలిచిపోయింది” అని నిర్వాసితుల ఆవేదన.రేవంత్ రెడ్డి జూపల్లి నాయకత్వంపై ఆశలుఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకే చెందిన నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హామీ ఇవ్వడంతో, కొల్లాపూర్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు పర్యవేక్షణపై నిర్వాసితులు పూర్తి నమ్మకం ఉంచుతున్నారు.వారు స్పష్టంగా చెబుతున్నారు“ఈసారి అయినా మా న్యాయహక్కు నెరవేరాలి. ఉద్యోగాలు, వెంటనే అమలు చేయాలి.”నిర్వాసితుల ఒకే డిమాండ్98.జీవోను సత్వరమే అమలు చేసి, శ్రీశైలం నిర్వాసితుల ప్రతి కుటుంబానికి హామీ చేసిన ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి.నాలుగు దశాబ్దాలుగా సాగుతున్న ఈ నిరీక్షణకు ముగింపు పలకాలని నిర్వాసితుల వేదన.

## పెద్దమారూర్ మహిళా సంఘాల సభ్యులకు ఇందిరా మహిళా శక్తి లో భాగంగా గ్రామ సంఘాలకు చీరలు పంపిణీ చేసిన



**చిన్నంబావి, నవంబర్ 25 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో ఘనంగా జరిగింది. గ్రామంలోని అర్హులైన మహిళలకు చీరలను పిఎసిఎస్ చైర్మన్ బగ్గారి నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కల్వకోల్ ఉసేనయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు కలిసి అందజేశారు.కార్యక్రమంలో పెద్దమారూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నడుస్తున్న ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమం పట్ల నిబద్ధతతో పనిచేస్తోందని, మహిళా సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల అక్కచెల్లెల కోసం రేవంత్ రెడ్డి కానుకగా “ఇందిరా మహిళా శక్తి” పేరిట చీరలను అందజేయడం సంతోషకరమన్నారు.గ్రామంలోని మొత్తం 38 సంఘాలకు చెందిన 470 మంది మహిళలకు చీరల పంపిణీ చేపట్టారు. చీరలు అందుకున్న మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యంగా మంత్రి జూపల్లి కృష్ణారావు పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బగ్గరి నర్సింహారెడ్డి, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు, కల్వకోలు ఉసేనయ్య, హనుమంతరావు, చుక్కారావు, రాజ్‌కుమార్, నాయుడు, నరేందర్ గౌడ్, నరేశ్ యాదవ్, కీతపాగ శివ, బుక్ కీపర్ లక్ష్మయ్య, గ్రామ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం సింగల్ విండో చైర్మన్ పుట్టి ఈద్దప్ప

దామరగిద్ద నవంబరు 25(ప్రజాజ్యోతి) : మహిళల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సింగల్ విండో చైర్మన్ పుట్టి ఈద్దప్ప అన్నారు. మంగళవారం దామరగిద్ద మండల పరిధిలోని ఆశన్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి హాజరై చీరలు పంపిణీ చేసి మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వడ్డీలేని రుణాలు మహిళా సంఘాల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ పెట్రోల్ బంకుల నిర్వహణ గ్యాస్ సిలిండ్ల రాయితీ మహిళా క్యాంటీన్లు వరి కొనుగోలు కేంద్రాల నిర్వహణ ఆర్టీసీలో అద్దె బస్సులు నడిపే విధంగా వీలు కల్పించిన ఘనత కాంగ్రెస్ కే దక్కిందన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొని మహిళా సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం చీరలు అందుకున్న మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమలో మండల నాయకులు లక్ష్మణ్ రవీందర్ రెడ్డి సదానందం గోవింద్ రెడ్డి నవీన్ రెడ్డి భగవంతు స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి కళావతి గ్రామ పెద్దలు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రహదారులపై స్పీడ్ బ్రేకర్లు ట్రాఫిక్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

దామరగిద్ద నవంబర్ 25(ప్రజాజ్యోతి):
మండల కేంద్రంలోని ప్రధాన రహదారులపై ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని మంగళవారం స్థానిక ప్రజలు కోరుతున్నారు. ప్రతిరోజు వాహన రాకపోకలు అధికంగా ఉండడంతో అనేక ప్రాంతాల్లో వేగంగా వెళ్లే వాహనాల కారణంగా ప్రమాదాల పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో ముఖ్య రహదారులపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు వాటి వద్ద సూచిక బోర్డులు తప్పనిసరిగా పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. స్పీడ్ బ్రేకర్లు హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్ల ముఖ్యంగా బస్సు స్టాండ్ స్కూల్ జోన్లు మార్కెట్ ప్రాంతాలు గ్రామాల ప్రవేశ ద్వారాల వద్ద ప్రమాదాలు పెరుగుతున్నాయన్నారు. ప్రమాదాల నివారణ కోసం వెంటనే సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకుని రహదారులపై స్పీడ్ బ్రేకర్లు ట్రాఫిక్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.



# చేనేత మగ్గాలను పర్యవేక్షించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజ్ కుమార్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్25:అలంపూర్ నియోజకవర్గం మంగళవారం రోజున రాజోలి మండల కేంద్రంలో పి డి అగర్వాల్ చేనేత కార్మిక కళాకారుల రాజోలి వర్క్ షెడ్ ఇంచార్జ్ యండీ నిషాక్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజ్ కుమార్ చేనేత మగ్గాలను పర్యవేక్షించే తరుణంలో మగ్గాలు చేనేత కార్మికుల స్థితిగతులు తెలుసుకోవడానికి రాజోలి గ్రామానికి రావడం జరిగింది.అక్కడికి వచ్చిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కి చేనేత కార్మికుల సమక్షంలో ఘనంగా స్వాగతం పలుకుతూ చేనేత పట్టు దండలతో సన్మానం చేయడం జరిగింది.అనంతరం చేనేత కార్మికులతో మాట్లాడుతూ..వారి యొక్క పరిస్థితులను నేరుగా తెలుసుకుంటూ చీరలు తయారు చేసే విధానాన్ని దగ్గరుండి చూసి వాటి యొక్క వివరాలను క్లుప్తంగా తెలుసుకోవడం జరిగింది. చేనేత షెడ్ ఇన్చార్జ్ నిషాక్ మాట్లాడుతూ, రాజోలి గ్రామంలోని దాదాపు 1100 కుటుంబాలు పైగా చేనేత వృత్తి మీద నమ్ముకుని జీవనాన్ని సాగిస్తున్నారు అందులో ఎక్కువ శాతం యువకులే ఉండడంతో ఇంకా 30 సంవత్సరాల వరకు చేనేత వృత్తి కళకళలాడుతూనే ఉంటుంది అని తెలియజేస్తూ ప్రభుత్వం చేనేత



వృత్తిమీద కొత్తగా సంక్షేమ ఫలాలు అందిస్తే ఈ వృత్తి కనుమరుగయ్యే అవకాశం ఉండదు ఇట్టి విషయం మీద మీ దృష్టికి ఏదైనా వస్తే మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరరు.స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ స్పందిస్తూ చేనేత కళాకారుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజోలి మండల రెవెన్యూ ఆఫీసర్ రామ్మోహన్,మండల రెవిన్యూ అధికారి ఆర్ ఐ చంద్రశేఖర్,గ్రామ జిపిఓ హుస్సేన్,రాజోలి చేనేత కార్మికులు పాల్గొనడం జరిగింది.

## సమాన న్యాయం సమగ్ర అభివృద్ధే మా ధ్యేయం: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

### - ప్రతీ వర్గాన్ని సంక్షేమ ప్రవాహంలోకి తెచ్చే దిశగా ప్రభుత్వం అడుగులు

### - కోటకదిరలో ముదిరాజ్ సామూహిక భవనం ప్రారంభం



మహబూబ్ నగర్ నవంబర్ 25 ( ప్రజా జ్యోతి బ్యూరో )
ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణలో ప్రతి వర్గం సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం పనిచేస్తోందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్ నగర్ గ్రామీణ మండలం కోటకదిరలో ముడా నిధులతో 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ముదిరాజ్ సామూహిక భవనాన్ని ఆయన ప్రధాన అతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని చెప్పారు. ముఖ్యంగా ఆరు గ్యారంటీ పథకాలు ప్రతి కుటుంబానికి చేరే విధంగా ప్రభుత్వం కట్టుదిట్టంగా పనిచేస్తోందని వెల్లడించారు. ప్రతి వర్గానికి సమాన న్యాయం, సమాన అభివృద్ధి అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ముదిరాజ్ సామూహిక భవనం ప్రారంభం ద్వారా ఆ వర్గ ప్రజలకు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వర్తించుకునే వేదిక సిద్ధమైనట్టుగా పేర్కొన్నారు. ఇది గ్రామాభివృద్ధిలో మరో ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, జిల్లా మత్స్య సహకార సంఘం ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు మల్లు అనిల్ కుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రామచంద్రయ్య, గోవింద్ యాదవ్, ధర్మాపూర్ నర్సింహా రెడ్డి, ఖాజా, నాగయ్య, తహసీల్దార్ బి. శ్రీనివాస్, ఎంపిడిఓ కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఖాజీపూర్ గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్25 :నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని గ్రామంలోని అర్హులైన మహిళలకు చీరలను పంపిణీ చేశారు.కాంగ్రెస్ నాయకుడు యండి ఖాజా,గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి చీరలను అందజేశారు.ఈ కార్యక్రమానికి విఓఏ లాలప్ప, లాలప్ప,కాంగ్రెస్ నాయకులు రఘు, సాయిలు తదితరులు హాజరై పాల్గొన్నారు.గ్రామ ప్రజలు కూడా భారీ సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు.







## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభించిన మంత్రాలయ పీఠాధిపతులు

**మల్దకల్ నవంబర్ (ప్రజా జ్యోతి ప్రతినిధి):**ఆదిశీలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శుభదేంద్ర తీర్థ స్వామి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్వామీజీకి పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో పూజలు నిర్వహించి బ్రహ్మోత్సవాల అఖండ జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. అపర తిరుపతిగా విలసిల్లే మల్దకల్ క్షేత్రంలో ప్రతి ఒక్కరు స్వామి వారిని దర్శించుకుని ముక్తిని పొందాలని స్వామీజీ కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో హైదరాబాదులో మాట్లాడి మల్దకల్ క్షేత్రానికి మరింత వైభవం తీసుకువచ్చేలా కృషి చేస్తానని స్వామీజీ తెలిపారు. అనంతరం స్వామీజీ భక్తులకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దిరేంద్ర దాస్, ప్రహ్లాద చారి, వారి అరవిందరావు చంద్రశేఖర రావు బాబురావు అశోక్ సీతారామరెడ్డి మధుసూదన్ రెడ్డి చక్రధర్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వీరారెడ్డి ఆర్యవైశ్య సంఘం నాయకులు బాదామి శ్రీనివాసులు మనసానీ నాగరాజు తాటికొండ వెంకటేష్ వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్ సులభతరం చేసే దిశగా మీసేవ కమిషనర్ సూచనలు



మహబూబ్ నగర్ నవంబర్ 25 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలో విద్యార్థులు పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం ఈ-పాస్‌లో సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకునే విధానాలను రూపొందించాలని మీసేవ కమిషనర్ రవికిరణ్ సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి ఎస్సి, ఎస్టి, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆదాయం, కుల ధృవీకరణ సహా విద్యార్థుల కు అవసరమైన ధ్రువపత్రాలను మీసేవ ద్వారా త్వరితగతిన జారీ చేసే వేగవంతమైన మార్గాలను అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఈ-పాస్ రిజిస్ట్రేషన్ చేసే సరళమైన విధానాలను రూపొందించాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిణి సునీత, షెడ్యూల్ తెగల అధికారి జనార్ధన్, బీసీ మరియు మైనార్టీ వెల్ఫేర్ అధికారిణి ఇందిరా సహా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మురహరి దొడ్డి గ్రామంలో రహదారి ప్యాచ్ వర్క్ ప్రారంభం

### గ్రామ దాత ముందుకొచ్చి సేవా కార్యక్రమం దుకాణం బాబు



**కృష్ణ నవంబర్ 24/ (ప్రజాజ్యోతి )**కృష్ణా మండలం, పరిధిలోని టైరోడ్డు నుండి మురహరిదొడ్డి: గ్రామకి వాహనదారులు ఇబ్బంది ఎదుర్కొన్నారు అభివృద్ధి పట్ల బాధ్యతతో ముందుకొచ్చిన స్థానిక దాత (దుకాణం బాబు) మురహరి దొడ్డి గ్రామంలో దెబ్బతిన్న రహదారులపై ప్యాచ్ వర్క్ పనులను స్వయంగా బాధ్యత తీసుకొని ప్రారంభించారు. ఇటీవల భారీ వర్షాల కారణంగా గ్రామంలోని ప్రధాన రహదారి మరియు అంతర్గ్రామ మార్గాలు పలు చోట్ల గుంతలుగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దుఖనం బాబు మాట్లాడుతూ,"ప్రభుత్వ పనులు ప్రారంభం కావడానికి సమయం పట్టే సందర్భాల్లో గ్రామాభివృద్ధి కోసం ఇలాగే ముందుకొచ్చే వ్యక్తులు ఎంతో దోహదపడతారు. గ్రామం కోసం దాత చేసిన ఈ సాయం అభినందనీయం," అని తెలిపారు.ప్రాంత ప్రజలు కూడా దాతకు కృతజ్ఞతలు తెలుపుతూ, రహదారి మరమ్మతులతో తమ ప్రయాణసౌకర్యం మెరుగవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.దాత మాట్లాడుతూ,"గ్రామం మన ఇల్లు లాంటిదే. ఎవరికి పడితే వారు కాకుండా మనమే ముందడుగు వేయాలి. రహదారి సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు చిన్న సహాయం చేసినందుకు ఆనందంగా ఉంది," అని అన్నారు.

# పోడు సాగు చేస్తున్న గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వాలి

### గతంలో రేడింగు తిరిగిన గిరిజనుల భూములలో ఫారెస్ట్ అధికారులు జోలికి వెళ్ళరాదు

### తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ అశోక్



**కొల్లాపూర్ నవంబర్ 25 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ మండల పరిధిలో ముక్కిడిగుండం గ్రామంలో గత 30 సంవత్సరాలుగా సాగు చేస్తున్నటువంటి పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజు ముక్కుడిగుండం గ్రామంలో గిరిజనులతో కలిసి గ్రామంలో నిరసన ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ అశోక్ మాట్లాడుతూ. గత 30 సంవత్సరాలుగా గ్రామంలో గిరిజనులు సాగు చేస్తున్నటువంటి భూములకు టిఆర్ఎస్ ప్రభుత్వం కొంతమంది గిరిజనులకు హక్కు పత్రాలు ఇచ్చినప్పటికీ మరికొంతమంది గిరిజనులు పోడు భూములకు అప్లై చేసుకోకపోవడం వల్ల హక్కు పత్రాలు రాలేదని గతంలో సాగు చేస్తున్న భూములకు రీడింగ్ ఉన్నప్పటికీ అవేవీ పరిగణములో తీసుకోకుండా ఫారెస్ట్ అధికారులు ఆ సాగు చేస్తున్న పోడు భూములలో అటవీ శాఖ సిబ్బంది చెట్లు మొక్కలు నాటుతున్నారు దీనిని తెలంగాణ గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తు అలాంటి భూములు ఏవైనా కొత్తవి కొట్టి ఉంటే వాటి స్థానంలో మొక్కలు నాటాలని అవే సాకుగా చూపి గత సంవత్సరాలకు సాగు చేస్తున్న భూములలో కూడా చెట్లు నాటే కార్యక్రమం చేపడితే గిరిజన సంఘం ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఫారెస్ట్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు అటవీ హక్కుల చట్టం ప్రకారం 1/70 జీవో అమలు చేయాలని అటవీ హక్కుల చట్టం ప్రకారం ప్రతి గిరిజన కుటుంబానికి పది ఎకరాల భూమి ఇవ్వాలని జీవోలో ఉన్నప్పటికీ దానిని ప్రభుత్వాలు అమలు చేయడం లేదని. అనంతరము ఫారెస్ట్ అధికారులు గిరిజనులను భయం భ్రాంతులకు గురి చేస్తూ ఈ మధ్య వర్షాలు ఎక్కువ ఉండడం వలన చాలామంది గిరిజనులు పొలాలు చదును చేసుకొని విత్తనాలు వేసుకుందామని దుక్కు దున్నుకొని ఉంటే ఆ పొలాలలో ఫారెస్ట్ అధికారులు మొక్కలు నాటుతున్నారు గిరిజనులకు జీవన ఉపాధి లేక పంటలు వేసుకునే సందర్భంలో గిరిజనుల నోట్లో మట్టి కొట్టే విధంగా ప్రవర్తిస్తున్న ఫారెస్ట్ అధికారులు. గ్రామంలో గిరిజనులు ఇదే భూమిని నమ్ముకుని కుటుంబాలకు జీవన ఉపాధి లేకపోవడంతో ఇక్కడి నుండి వేరే ప్రదేశాలకు వలసగా వెళుతున్నారని గ్రామ గిరిజనులు ప్రజాసంఘుల నాయకులతో ఆవేదనలు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యక్తం చేశారు. గ్రామంలో గిరిజనులు గత 30 సంవత్సరాల నుంచి సాగు చేస్తున్న భూములకు రాష్ట్ర ప్రభుత్వము గిరిజనులకు పట్టాలు ఇచ్చి గిరిజనులకు రక్షణ కల్పించాలని గిరిజన సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట పొలాలలో జెసిబి తో గుంతలు తొవ్వుతున్నారని తమ ఆవేదనలు ప్రజాసంఘాలకు వ్యక్తం చేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము గతంలో సాగు చేస్తున్న భూములకు పట్టాలు కల్పించి వారికి రక్షణ ఇవ్వాలని ప్రజాసంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్. మళ్లీ గిరిజన భూములను రైడింగ్ చేస్తే కొల్లాపూర్ ఫారెస్ట్ ఆఫీసు ముందు గిరిజన సంఘాలు ధర్నా చేస్తాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని గిరిజన సంఘాల నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో డి వెంకటయ్య శక్రు నాయక్ శ్రీరాములు పాపియా నాయక్ రాముడు నాయక్ హరియ బొజ్జ సేవ్య నాయక్ వారితో పాటు గ్రామ గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.



## మహబూబ్‌నగర్ కొత్త డీసీసీ అధ్యక్షుడికి ఎమ్మెల్యే ఘనసత్కారం

మహబూబ్ నగర్ నవంబర్ 25 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీకి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సంజీవ్ ముదిరాజ్‌ను స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారంలో సమిష్టిగా ముందుకు సాగాలని కోరారు. కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సంజీవ్ ముదిరాజ్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తారన్న నమ్మకం వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ శక్తిని గ్రామస్థాయికి చేర్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెక్కెరి మధుసూదన్ రెడ్డి, సీజే బెనహర్, ప్రవీణ్ కుమార్, రఘుపతి రెడ్డి, రియాజ్, తాహెర్, బండిమల్లేష్ మల్లేష్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ అధ్యక్షులుగా ఆలంపల్లి కృష్ణ



**వెల్దండ( ప్రజా జ్యోతి) నవంబర్ 25:**
వెల్దండ మండల వాసవి క్లబ్ నూతన అధ్యక్షులుగా ఆలంపల్లి కృష్ణ ఎన్నికయ్యారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చురామకృష్ణ, 2026 గవర్నర్ కల్మిచర్ల రమేష్, చార్టెడ్ ప్రెసిడెంట్ పూరి రమేష్ ల సమక్షంలో ఎన్నుకున్నారు. వెల్దండ మండల వాసవి క్లబ్ అధ్యక్షులుగా ఆలంపల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పూరి అనిల్, కోశాధికారిగా కాసం అరవింద్, వనిత క్లబ్ అధ్యక్షురాలు ఆలంపల్లి అనిత, ప్రధాన కార్యదర్శి పూరి లక్ష్మి, కోశాధికారి కాసం శ్రీదేవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గాన్ని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రచార కార్యదర్శి మిరియాల రాజయ్య, వెల్దండ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, మాజీ ఆర్సి సాతాపూర్ మల్లేష్, మాజీ ప్రధాన కార్యదర్శి బికుమాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఆలంపల్లి కృష్ణ మాట్లాడుతూ, రాబోయే కొత్త సంవత్సరంలో వాసవి క్లబ్ ద్వారా మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

# గ్రామాలలో సర్పంచ్ ఎన్నికలకు సిద్ధం

### నేటి నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి

### ప్రజా సంక్షేమ పథకాలు బందు

### అభివృద్ధి శంకుస్థాపనలు బంధు



**కొల్లాపూర్ నవంబర్ 25 ప్రజా జ్యోతి**
గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారం గావిడుదలచేశారు.తెలంగాణ రాష్ట్రంలో మూడు దిశలవారీగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయి. ఒక దిశకు మరొక దిశకు మధ్య రెండు రోజుల వ్యవధి ఉంటుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ప్రకటించారు.గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూలు మూడు దిశల్లో పోలింగ్, మొదటి విడత డిసెంబర్ 11వ తేదీన.రెండవ విడత డిసెంబర్ 14న.మూడో విడత డిసెంబర్ 17న.రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అధికారంగా విడుదల చేశారు.మొదటి విడత నామినేషన్ల తేదీలు, 27-11-2025 మొదటి విడత గ్రామా సర్పంచుల నామినేషన్లు.రెండో విడత సర్పంచుల నామినేషన్ల తేదీలు,30-11-2025 గ్రామ సర్పంచ్ల నామినేషన్.
మూడో విడత నామినేషన్లు,03-12-2025 సర్పంచులు నామినేషన్లు వేసుకోవడానికి తేదీలను అధికారం ఎన్నికల కమిషనర్ వెల్లడి.ఓట్ల పోలింగ్ ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఫలితాలు మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ ప్రారంభం సర్పంచుల గెలుపు ఓటమి అదే రోజు అధికారంగా అధికారులు ప్రకటిస్తారు. రేపటి నుంచే ఎన్నికల కోడ్ అమలులో వచ్చినది. ఇకనుండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు బందు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు బందు ఎందుకంటే ఎన్నికల కోడ్ అమలులో ఉన్నది కాబట్టి సంక్షేమ పథకాలకు బ్రేకు.



Elections / Most Urgent

TELANGANA STATE ELECTION COMMISSION
1st Floor, DTCP Building, A.C. Guards, Hyderabad – 500 004.

Manda Makarandu, IAS
Secretary (FAC)

Off: 29801522
E-mail: sec.telangana@gamil.com
Website: tsec.gov.in

Lr.No.1085/TGSEC-PR/2025 Date:25.11.2025

To
The Public Relations Officer
I&PR Department
Government of Telangana
Hyderabad.

Sir,

Sub:- TGSEC – 2nd Ordinary Elections to Gram Panchayats, 2025 – Press meet on 25.11.2025 at 6.15 P.M. - Intimation – Reg.

***

It is to inform that the State Election Commission intends to hold a press meet today i.e on 25.11.2025 at 6.15 P.M. at 1st floor, DTCP Building on conduct of 2nd Ordinary Elections to Gram Panchayats.

Hence, you are requested to inform the print and electronic media to attend the Press Meet.

Yours faithfully,
Sd/- Manda Makarandu
Secretary (FAC)

//ATTESTED//
JT.SECRETARY

# బీసీ రిజర్వేషన్లు కల్పించడంలో మోసం చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

### కామారెడ్డి బిసి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కు మరోసారి మోసం

### స్థానిక సంస్థల ఎలక్షన్ లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతాం.

### కల్వకుర్తి మండల సర్పంచల సంఘం మాజీఅధ్యక్షులు ఎముకజంగయ్య



**కల్వకుర్తి నవంబర్ 25( ప్రజా జ్యోతి )**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పిస్తామని ప్రభుత్వం మోసం చేసిందని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీలు ఇచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను నిట్టనిల వున మోసం చేశాయని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య దయ్యబట్టారు. జీవో నెంబర్ 9 ద్వార బీసీలను ఆశల పల్లకిలో ఊరేగించి జీవో నెంబర్ 46 ద్వార బీసీలను నట్టేట ముంచడంతో పాటు అసలు రిజర్వేషన్ కు ఎసరు వచ్చిందన్నారు. 2024 జనాభా లెక్కల ప్రకారం, గత ప్రభుత్వం మాదిరిగానే రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ప్రభుత్వం 23 శాతం బీసీలకు, 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 12 శాతం, మిగిలిన శాతం మహిళ, జనరల్ కు కేటాయించడం జరిగిందని చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 460 గ్రామ పంచాయతీలు ఉండగా, 133 ఎస్టీలకు, 86 ఎస్సీలకు, బీసీలకు 61, జనరల్ కు 181 స్థానాలు కేటాయించడం జరిగిందన్నారు. సగ భాగం ఉన్న బీసీలకు నాగర్ కర్నూల్లో 61 సర్పంచ్ స్థానాలు కల్పించడం ఏంటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కల్వకుర్తి నియోజకవర్గంలో 158 సర్పంచ్ స్థానాలకు గాను బీసీలకు 20 స్థానాలు కల్పించడం విడ్డూరంగా ఉందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు తుంగలో తొక్కి, పాత రిజర్వేషన్ 23 శాతం అని చెప్పి ఇవ్వకుండ, 13 శాతానికి కుదించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. జనాభాలో సగభాగమైన బీసీలను ఆ నగదొక్కే కుట్ర నడుస్తుందని, ఇందుకు నిదర్శణం ఈ రిజర్వేషన్లు అని ఆయన అన్నారు. డెడికేషన్ కమిషన్ ప్రకారం రిజర్వేషన్లు కల్పించామని చెపుతున్న ప్రభుత్వం ఈ రిజర్వేషన్లపై ఉన్న అనుమానాన్ని నివృత్తి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అనంతరం ఆయన ప్రభుత్వానికి పలు ప్రశ్నలను సందించారు. 42 శాతం బీసీ లకు రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన మ్యానిపేస్టోను ఎందుకు అమలు పర్చలేదని, చట్ట బద్దత కల్పించ కుండ జీవో నెంబర్ 9 ఎందుకు తీసుకొచ్చిరని అఖిల పక్షాన్ని ఢిల్లీకి ఎందుకు తీసుకెళ్లాలేదని పార్లమెంట్లో 42 శాతం బీసీబిల్లు అమలుపై ఎందుకు చర్చించలేదని అన్నారు. రాజ్యాంగం సవరించి 9 షెడ్యూల్లో బీసీ బిల్లును ఎం దుకు చేర్చలేదని లోక్సభలో ప్రయివేట్ మెంబర్ బిల్లు ఎందుకు ప్రవేశపెట్టలేదని ఆయన పలు ప్రశ్నలను ప్రభుత్వాలకు సందించారు. బీసీల పట్ల ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహారిస్తున్నాయని, ఇందుకు నిదర్శణం బీసీ నాయకత్వం ప్రభుత్వాలు ఇచ్చిన పదువులు తీసుకొని కాలయాపన చేస్తూ, బీసీలను మోసం చేస్తున్నాయని ఎముక జంగయ్య ధ్వజమెత్తారు. ఇలాగే ఉంటే భవిష్యత్లో బీసీల బ్రతుకు అంధకారమైవుతోందని, ఈ విషయాన్ని బీసీ మేధావులు నాయకులు బీసీలు గుర్తించాలన్నారు.

# ఉదండపూర్ నిర్వాసితుల పునరావాస పనులకు వేగం - కలెక్టర్ ఆదేశాలు



మహబూబ్ నగర్ నవంబర్ 25 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఉదండపూర్ రిజర్వాయర్ కింద ఇళ్లు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు కేటాయిస్తున్న ప్లాట్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. వల్లూరు, ఉదండపూర్, తుమ్మలకుంట తండా, రేగడిపట్టి తండా, చిన్నగుట్ట తండా, శామగడ్డ తండా, ఒంటిగుడిసె తండా, పోలేపల్లి వ్యవసాయ క్షేత్రం ప్రాంతాల్లో రిజర్వాయర్ కారణంగా ఇండ్లు కోల్పోయిన వారికి పునరావాసం కింద 300 గజాల స్థలాలను కేటాయిస్తుండగా, వారికి అవసరమైన ప్రాథమిక వసతులన్నీ అందేలా పనులు జరగాలని సూచించారు. పునరావాస ప్రాంతాల్లో ప్రైమరీ హెల్త్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, అంగన్వాడి కేంద్రాలు, వెటర్నరీ హాస్పిటల్, కమ్యూనిటీ హాల్స్, గ్రామ పంచాయతీ భవనం, పార్కులు, రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, ఓవర్ హెడ్ ట్యాంకులు, మిషన్ భగీరథ పైపులైన్ల వంటి మౌలిక వసతుల పనులు ఎటువంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల పురోగతిని శాఖలవారీగా సమీక్షిస్తూ, ఎక్కడ ఇబ్బందులు తలెత్తినా వెంటనే పరిష్కరించి పనులు నిరాటంకంగా సాగేలా చూడాలని సూచించారు. నిర్వాసితులకు ఇచ్చే వసతుల నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్, ఆర్డీవో నవీన్, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాంరెడ్డి, ఇరిగేషన్, మిషన్ భగీరథ, విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మైనర్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు

మహబూబ్ నగర్ నవంబర్ 25 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనదారులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ డ్రైవ్‌లో ఇన్స్పెక్టర్ ఇజాజుద్దీన్ సిబ్బందితో కలిసి మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం, ట్రిబుల్ రైడింగ్ వంటి ఉల్లంఘనలను గుర్తించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 35 ద్విచక్ర వాహనాలను నిలిపివేసి, వాటిని నడిపిన మైనర్లను వారి తల్లిదండ్రులతో కలిసి స్టేషన్‌కు రప్పించారు. అనంతరం డీఎస్పీ వెంకటేశ్వర్లు కౌన్సిలింగ్ నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఎందుకు తప్పనిసరి, వాటిని పాటించకపోతే ప్రాణాలకు ఎలాంటి ప్రమాదాలు సంభవిస్తాయో తల్లిదండ్రులు మరియు మైనర్లకు అవగాహన కల్పించారు. ఈసారి కేసులను ఫైన్‌తో ముగిస్తున్నప్పటికీ, ఇకపై ఇలాంటి నిబంధనల ఉల్లంఘనలు గమనిస్తే వాహనాలను సీజ్ చేసి, లైసెన్స్ రద్దుకు చర్యలు తీసుకుంటామని డిఎస్పీ హెచ్చరించారు. ప్రజల ప్రాణ భద్రత కోసం హెల్మెట్ తప్పనిసరి, మైనర్లకు వాహనాలు అప్పగించకుండా తల్లిదండ్రులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలంటూ జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

## వెల్దండ నూతన డిప్యూటీ తహసిల్దార్ గా అలి....



వెల్దండ (ప్రజా జ్యోతి) నవంబర్ 25: వెల్దండ నూతన డిప్యూటీ తహసిల్దార్ గా మహమ్మద్ అలి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదిలలో భాగంగా ఇక్కడ విధులు నిర్వహించిన డిప్యూటీ తహసిల్దార్ కిరణ్ కుమార్ బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో తాడూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తూ వెల్దండ డిప్యూటీ తహసిల్దార్ గా వచ్చారు.

## మహిళ ఉన్నది తెలంగాణ ప్రగతి



కృష్ణ నవంబర్ 25/ (ప్రజా జ్యోతి) కృష్ణ మండలం కేంద్రంలోని మురహరి దొడ్డి గ్రామపంచాయతీ కార్యాలయం లో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మంగళవారం మండల అధ్యక్షుడు మరియు గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మహిళ సంఘం సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం అధ్యక్షుడు రాజప్ప గౌడ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు ఉన్నది తెలంగాణ ప్రగతి అనే అభివృద్ధి కొరకే ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజప్ప గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డి రాకేష్, పంచాయతీ కార్యదర్శి రాజు, మహిళా సంఘాల అధ్యక్షురాలు పార్వతి, శంకరమ్మ ,మహదేవ్, జంబయ్య, పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ చట్టాలను ఉపసంహరించుకోవాలి

### దేశవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్



అచ్చంపేట నవంబర్ 25 (ప్రజా జ్యోతి) కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను కాలరస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడానికి సిఐటి జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్ తీవ్రంగా వ్యతిరేకించారు. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ ఉపసహరించుకొని వరకు కార్మికుల పోరాటాలను ఉధృతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అచ్చంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాల్ కార్మికులచే సమావేశం నిర్వహించి రేపు దేశవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాలు భాగంగా అచ్చంపేట పట్టణంలో జరిగే నిరసన కార్యక్రమంలో కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాలుగా పోరాటం చేసి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాయడం కోసం ప్రయత్నం చేస్తుందని అన్నారు. ప్రజలు కార్మికుల అభిప్రాయాలు లేకుండా పార్లమెంట్లో నూతన చట్టాలను తీసుకొస్తూ అమలు కోసం చర్యలు చేపట్టడానికి తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పటికీ కార్మికులు ఎనిమిది గంటల పని చేస్తుంటేే వచ్చే కార్మిక చట్టాల్లో 12 గంటలు పని చేయాలని నిబంధనలు తీసుకురావడం సంఘం పెట్టుకొని హక్కు లేకుండా కనీసం వారి యొక్క హక్కులను అడిగేటటువంటి పరిస్థితి లేకుండా కేంద్ర ప్రభుత్వం చేయడానికి తప్పు పట్టారు. అచ్చంపేట పట్టణంలో రేపు జరిగే నిరసనలో కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మల్లేష్ విద్యార్థి సంఘం నాయకులు సయ్యద్ మున్సిపల్ కార్మికులు సాయిలు గంగయ్య చంద్రమ్మ వెంకటమ్మ బాలమ్మ తిరుపతయ్య పవన్ ఉన్నారు

# నూతన ఎంపీడీఓ ఎస్సైని కలిసిన మండల భాజపా నాయకులు





చిన్నంబావి నవంబర్ 25 (ప్రజా జ్యోతి) చిన్నంబావి మండల కేంద్రమైన ఇటీవల నూతనంగా జాయిన్ అయినా ఎంపీడీవో మరియు ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన అధికారులను బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య నాగర్ కర్నూల్ జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇద్దరికీ చిరు సన్మాన కార్యక్రమం నిర్వహించారు . ఈ సన్మాన కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, చిన్నంబావి మండల ప్రధాన కార్యదర్శి సంపత్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కత్తి జానీ, మండల నాయకులు గోపి నాయుడు, మేకల చెన్నయ్య యాదవ్, జింకల కిరణ్ కుమార్, శివశంకర్, డిఎన్ రాము, వెంకటయ్య, విష్ణు, మరియు వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 7వ చిన్న నీటి వనరుల గణనకు మొబైల్ యాప్ ఆధారిత శిక్షణ ప్రారంభం

**మహబూబ్ నగర్ నవంబర్ 25 ( ప్రజా జ్యోతి బ్యూరో)** జిల్లాలో 7వ చిన్న నీటి తరహా నీటి వనరుల గణనను పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణకుల కోసం ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, “2023-24 ప్రామాణిక సంవత్సరానికి ఈ గణన పూర్తిగా పేపర్‌లెస్‌గా, ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా నిర్వహించబడుతుంది” అని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమం లో గణాంక అధికారి రంగారావు గణకులకు శిక్షణ అందించారు. జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి రవీందర్ మాట్లాడుతూ, వివిధ శాఖల నుండి వ్యవసాయ విస్తీర్ణ సిబ్బంది, గ్రామ పరిపాలన సిబ్బంది గణకులుగా నియమించి నవంబర్ 25 నుండి డిసెంబర్ 20 వరకు గణన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఐమావతి, గణాంక అధికారి నర్సింహులు, ఉప గణాంక అధికారులు, మండల గణాంక అధికారులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరి మహిళలకు కుట్టు మిషన్ పంపిణీ




అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 25:అలంపూర్ నియోజకవర్గ ముస్లిం సోదరీమణులకు కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్,వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 119 నియోజకవర్గంలో ఉన్న నిరుపేదలందరూ ప్రజాపాలన రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరుపేదలందరికి న్యాయం చేస్తుంది చేసేదాకా నిద్రపోదు అసత్యాలను నమ్మకండి. బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెబితేనే ఇప్పుడు మనమందరం నియోజకవర్గ పేద ప్రజలకు కూడా అందే వాటిలో కోతలు విధించాలని వాటిని కూడా ఆపాలన్న దురుద్దేశంతో అసత్యాలను నమ్మకూడదని తెలియజేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలు 200 యూనిట్లు ఉచిత కరెంట్ అయితేనేమి, ఇందిరమ్మ ఇల్లు అయితేనేమి, ఉచిత గ్యాస్ సిలిండర్,ఉచిత బస్సు,తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చే పనిలో కూడా నిమగ్నమై ప్రభుత్వాన్ని నడుపుతున్న తరుణంలో ప్రభుత్వానికి సహకరించడం మరిచిపోయి అసత్యాలను ప్రచారం చేయడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు.అల్లంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలంలోని శాంతినగర్ మున్సిపాలిటీ పరిధిలోని భవాని ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ నుండి విడుదలైన కుట్టు మిషన్లను ముస్లిం సోదరీమణులకు పంపిణీ చేయడం జరిగినది. తెలంగాణ రాష్ట్ర టెలికాం మెంబర్ ఇస్మాయిల్,సిరాజ్, మొయిన్దిన్, మండల అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెటాలియన్ లో వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 25:** నిరంతర శిక్షణతోనే నైపుణ్యత కమాండెంట్ ఎన్.జయరాజు మంగళవారం రోజున ఎర్రవల్లి మండల కేంద్రంలో పదవ బెటాలియన్ లో వార్షిక ఫైరింగ్ సాధన విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం పోలీసు సిబ్బంది ఆపరేషనల్ రెడీనెస్,లక్ష్యసాధన నైపుణ్యం,మరియు ఆయుధాల వాడకంలో నైపుణ్యాన్ని పెంపొందించే వార్షిక శిక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడింది. వార్షిక కాల్పుల అభ్యాసం పోలీసు శాఖలో తప్పనిసరి శిక్షణలో ఒక ముఖ్య భాగం. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న పోలీసులు పాల్గొని 9%ఎఎ% పిస్టల్,ఐ ఎన్ ఎస్ఎఎస్ రైఫిల్, ఎస్ఎల్ ఆర్ మొదలైన ఆయుధాలతో ఫైరింగ్ అభ్యాసం చేశారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు,శిక్షణాధికారులు భద్రతా చర్యలు,రేంజ్ క్రమశిక్షణ,ఆయుధాల నిర్వహణ మరియు కాల్పుల సరిఅయిన పద్ధతులపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. కమాండెంట్ ఎం. జయరాజు ఈ ఫైరింగ్ కార్యక్రమాన్ని పరిశీలించి, ఆపరేషనల్ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే నిరంతర శిక్షణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంలో పాల్గొన్న



సిబ్బంది చూపిన క్రమశిక్షణ,చొరవ మరియు నిబద్ధతను అభినందించారు. ఈ కార్యక్రమం అన్ని భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ విజయవంతంగా ముగిసింది. ప్రజల రక్షణ, వృత్తి నైపుణ్యాల్లో ఉన్నత ప్రమాణాలను కొనసాగించడంలో యూనిట్ తమ కట్టుబాటును మరోసారి పునరుద్ఘాటించింది. ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్లు నరేందర్ రెడ్డి,పాని ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసింగ్‌లో పారదర్శకత, స్పందనతో పని చేయాలి : ఎస్పీ దరావత్ జానకి

### - మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి విధుల నిర్వహణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ఎస్పీ సమగ్ర సమీక్ష

**మహబూబ్ నగర్ నవంబర్ 25 ( ప్రజా జ్యోతి బ్యూరో )** మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్‌ను మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి సందర్శించి, స్టేషన్‌లో జరుగుతున్న విధుల నిర్వహణ, ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, ఫైళ్ల ప్రాసెస్‌పై విస్తృతంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ సిబ్బందితో మాట్లాడి, ప్రతి ఒక్కరు నిర్వహిస్తున్న బాధ్యతలు, కేటాయించిన పరిధిలో పహారా విధులు ఎలా అమలు



అవుతున్నాయన్న విషయాలను విశదంగా తెలుసుకున్నారు.
స్టేషన్‌కు వచ్చే దరఖాస్తుదారుల్ని ఎలా ఆదరిస్తున్నారు, వారి సమస్యలను ఎంత త్వరగా పరిష్కరిస్తున్నారు, రిజిస్టర్ ఫైళ్లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతున్నాయా వంటి అంశాలను పరిశీలించారు. ప్రతి దరఖాస్తును రిసెప్షన్‌లో తప్పనిసరిగా నమోదు చేసి, కేసు చేయాల్సిన విషయాల్లో వెంటనే కేసులు నమోదు చేయాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. అన్ని కేసులను సీసీటీఎన్ఎస్‌లో సమయానికి అప్‌లోడ్ చేయాలని, ఆలస్యం లేకుండా బాధితులకు సేవ అందించాల్సిన బాధ్యత పోలీసులదేనని స్పష్టం చేశారు. ముందున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శాంతి భద్రతల నిర్వహణపై ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులకు అవకాశం ఇవ్వకుండా అప్రమత్తంగా పనిచేయాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, రూరల్ సీఐ గాంధీ నాయక్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇటిక్యాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించిన డిఎంహెచ్ఓ

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 25:ఇటిక్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను గద్వాల జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్.సంధ్యా కిరణమై మంగళవారం రోజున సందర్శించి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి ఆల్ ప్రోగ్రామ్స్ పై రివ్యూ తీసుకున్నారు. డిఎంహెచ్ ఓ మాట్లాడుతూ.. పిహెచ్ సి లో సాధారణ డెలివరీలు ఓపి సేవలు, ల్యాబ్ మరియు ఫార్మసీ అన్ని సేవలు ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు అందరూ సమయపాలన పాటించి విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.. అంతేకాక మాత శిశు సంరక్షణ సేవలు గర్భిణీ స్త్రీలు మరియు బాలింత తల్లులు ప్రభుత్వ ఆసుపత్రులకు డెలివరీకి వెళ్లేటట్టు మోటివేషన్ చేయాలని ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించవద్దని అదేవిధంగా ఎన్సీడీ స్క్రీనింగ్ 30 సంవత్సరాల పైబడిన వారందరికీ స్క్రీనింగ్ నిర్వహించి ఆన్లైన్ చేయాలని మిగిలిన నాలుగు నెలలలో ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయాలని సందర్భంగా తెలిపారు. ఒక్కొక్క సబ్ సెంటర్ యొక్క డెలివరీలను అడిగి తెలుసుకున్నారు. మొదటి ప్రైమ్ మినిస్టర్ నందు టార్గెట్ ప్రకారంగా నమోదు చేయాలని, పిఎన్సి విజిట్లు చేయాలని తెలిపారు. టీబి,లేప్రోసి, మరియు పాలియేటి ఒకేర్ క్యాన్సర్ పేషెంట్ల యొక్క జాబితా నందు ఉన్న వారిని జిల్లా ఆస్పత్రులకు పంపితే అక్కడ ట్రీట్మెంట్ నమోదు చేసుకుని సేవలు అందిస్తారని తెలిపారు, అదేవిధంగా జిర్యాట్రిక్ సేవలు,60 సంవత్సరములు పైబడిన వారు



వృద్ధులను జిల్లా ఆసుపత్రిలో 20 పడకల వసతులు ఉన్నాయని ఏ ప్రాబ్లం వచ్చిన అక్కడికి రెఫర్ చేయాలని తెలిపారు. ప్రతి ప్రోగ్రాం నందు 100% లక్ష్యాలను పూర్తి చేసి జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు అనంతరం పిహెచ్ సి నందు ప్రతి వార్డును పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్.రాధిక సిబ్బంది డాక్టర్ శరణ్య,జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్,ఎస్ టి ఎస్ రమేష్,సూపర్వైజర్లు, సత్యమ్మ,వెంకటేష్, నాగమ్మ ఎంపి హెచ్ ఈ ఓ శేఖర్,ఎంఎల్ హెచ్ పి స్టాఫ్,అనిరుద్,అనూస, రుక్మిణి,ఫార్మసిస్ట్ భిక్షపతి, ఏఎన్ఎంలు,హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.